www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -41 మంగళవారం 26 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts





# మహిళలకు అండగా

## కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

**ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**
**మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు**
**సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి**
**రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం**
**రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం**
**వర్చువల్ గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన**
**మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మే 25,(ప్రజావినికిడి):**
తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు.
తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. **మిగతా 2లో...**

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

**పలువురికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి**
**కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు**

2లో.



# 'ఇంకా పాఠాలు నేర్చుకోలేదు'..

**నీట్ పేపర్ లీక్‌లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!**



2లో.



# హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట..

## రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

**హైదరాబాద్ మే 25,(ప్రజావినికిడి):**
హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. **మిగతా 2లో...**

# బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

**ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం**
**నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా**
**అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా**
**సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందే**
**కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,మే 25,(ప్రజావినికిడి):**
బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. **మిగతా 2లో...**



# నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

**పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు**



**న్యూఢిల్లీ మే 25,(ప్రజావినికిడి):**
దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం **మిగతా 2లో...**

# ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

**ఈ యేడు మొక్కజొన్న అధికంగా దిగుబడి**
**సిపిఐ బృందంతో సిఎం రేవంత్ వెల్లడి**

**హైదరాబాద్, మే 25,(ప్రజావినికిడి):**
కేంద్రప్రభుత్వం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యింది. సీఎంని కలిసిన వారిలో **మిగతా 2లో...**





# నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్

**: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు**

# పలు ప్రాంతాల్లో ఈదురుగాలుల వర్షం

**రోహిణి ప్రవేశంతో మండుటెండలు మరింత తీవ్రం**
**-పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు**



# ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ , ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. కార్మికులకు కనీస వేతనాల పెంపుపై ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎంతో సీపీఐ నేతలు చర్చించారు. ధాన్యం సేకరణ, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడారు. కేంద్రప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లు చేయడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

**మొదటిపేజీ తరువాయి**

నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

### పలువురికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి

### కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు

**న్యూఢిల్లీ, మే 25,(ప్రజావినికిడి):**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

# హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట..

**మొదటిపేజీ తరువాయి**

ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 'ఇంకా పాఠాలు నేర్చుకోలేదు'..

### నీట్ పేపర్ లీక్‌లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!

**న్యూఢిల్లీ, మే 25,(ప్రజావినికిడి):**

దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న నీట్ పేపర్ లీక్ ఘటనలపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఎన్ని ఆదేశాలు ఇచ్చినా, ఎన్ని వివాదాలు తలెత్తినా 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఇప్పటికీ ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణలు కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది.పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఫైమా, యూడీఎఫ్ సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. లోపభూయిష్టంగా మారిన ఎన్‌టీఏ స్థానంలో సరికొత్త వ్యవస్థను తీసుకురావాలని లేదా దాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోర్టును కోరారు. నీట్ యూజీ పరీక్షలను కట్టుదిట్టంగా, స్వతంత్రంగా నిర్వహించేలా ఒక పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో డిమాండ్ చేశారు.

**మూడు రోజుల్లో అఫిడవిట్**

గత నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత పరీక్షల పర్యవేక్షణ కోసం కోర్టు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. గతేడాది నవంబర్ 14న ఏర్పాటైన ఈ మానిటరింగ్ కమిటీ చేసిన సిఫార్సులను ఎంతవరకు అమలు చేశారో స్పష్టం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ కమిటీకి నేతృత్వం వహించిన జస్టిస్ రాధాకృష్ణన్ కూడా సిఫార్సుల అమలుపై తీసుకున్న చర్యలను కోర్టుకు వివరించాల్సి ఉంటుంది. ఈ అఫిడవిట్లను మూడు రోజుల్లోగా సమర్పించాలని గడువు విధించింది.

## నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు

మే 25,(ప్రజావినికిడి):

తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు.రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం కల్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "మొన్నేమో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పి, ఇప్పుడు కేవలం 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటాం అనడం ఎంతవరకు సబబు? రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలి?" అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం ఆపి, వారి మెడలు వంచైనా సరే ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు."తాలు పెడితే తోలు తీస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సిద్దిపేట నియోజకవర్గంలోనే క్వింటాల్‌కు ఏకంగా 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు.

# మహిళలకు అండగా



**మొదటిపేజీ తరువాయి**

ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో కూడా చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతిని అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేసి, ఉచిత బస్సు ప్రయాణం వద్దంటూ రెచ్చగొట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లను ప్రభుత్వమే సంస్థకు చెల్లించిందని స్పష్టం చేశారు. మహిళలను బస్సులకు యజమానులను చేయాలనే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷-దదెకు ఇచ్చేలా ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగానే జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 553 బస్సులను ప్రారంభించబోతున్నామని సీఎం వివరించారు. ఇదే సమయంలో సొంత చెల్లెళ్లను ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన పరోక్షంగా స్పందిస్తూ, బయటకు వెళ్లగొట్టబడిన చెల్లెలు ఎలా శాపనార్థాలు పెడుతుందో అందరం చూస్తున్నామన్నారు.

---------------

# బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మీకి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయ్యిందని.. ఒక్కరికైనా రూ.2500 వచ్చాయా అని అడిగారు. కోడలుకు రూ.2500 ఇస్తామన్నాడని.. అత్తకు 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చాడని తెలిపారు. ఇలా ప్రతి వర్గానికి శఠగోపం పెట్టారని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని కేటీఆర్ తెలిపారు. టీ హబ్ పేరిట డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నిజాం కట్టిన ఆస్పత్రులు తప్ప కాంగ్రెస్ ఒక్క ఆస్పత్రి కట్టలేదని అన్నారు. కేసీఆర్ హయాంలో నగరానికి నాలుగు వైపులా 4వేల పడకలతో టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కేసీఆర్ నిర్మాణం చేస్తే రేవంత్ రెడ్డి కత్తెర పట్టుకుని తిరుగుతున్నాడని విమర్శించారు.

# పలు ప్రాంతాల్లో ఈదురుగాలుల వర్షం

### రోహిణి ప్రవేశంతో మండుటెండలు మరింత తీవ్రం -పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్,మే 25,(ప్రజావినికిడి):** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం పడింది. ఘట్‌కేసర్‌లో వడగళ్ల వర్షం కురిసింది. మెదక్, సూర్యాపేట జిల్లాల్లోనూ వర్షం కురిసింది. దీంతో ఎండల తీవ్రతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. మెదక్ పట్టణంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. గంగినేని థియేటర్ వద్ద నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మెదక్ మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ర్యాలమడుగులో ఈదురుగాలుల తీవ్రతకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పడిపోయింది. మంభోజిపల్లిలో 3 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడులో ఈదురుగాలులు ధాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇకపోతే రోహణి కార్తె సోమవారం నుంచే ప్రారంభం అయ్యింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. రోహిణీ కార్తె ప్రవేశించిన వేళ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. తెలంగాణ ప్రణాళికా సంఘం మే 25న విడుదల చేసిన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. చాలా ప్రాంతాల్లో ఎండ తీవ్రత 45 డిగ్రీల నుండి ఏకంగా 46.5 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే మొదలవుతున్న ఎండ తీవ్రత, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. దీనితో పాటు సూర్యాపేట, మంచిర్యాల జిల్లాల్లో 46.4 డిగ్రీలు, నల్గొండ, ఖమ్మం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 46.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పెద్దపల్లి, హనుమకొండ జిల్లాల్లో 46.2 డిగ్రీలు, జగిత్యాలలో 46.1 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, మహబూబాబాద్ జిల్లాల్లో 45.9 డిగ్రీలుగా ఎండ తీవ్రత నమోదైంది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగామ, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటేసి రెడ్ అలర్ట్ పరిధిలోకి వచ్చేశాయి.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ విషయానికి వస్తే.. నగరంలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, చుట్టుపక్కల ఉండే మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 42.4, రంగారెడ్డిలో 43.1, సంగారెడ్డిలో 42.1 డిగ్రీల చొప్పున ఎండలు ఉన్నాయి. కేవలం నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మాత్రమే నిన్నటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తక్కువగా నమోదై కాస్త ఉపశమనం కలిగించాయి. అయితే, రాబోయే మూడు రోజుల వాతావరణ ముందస్తు సూచనలు కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేవు. రానున్న రోజుల్లో ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాల్లో ఎండలు మరింత ముదిరి 45.7 డిగ్రీల వరకు వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యం గా మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు తగ్గించుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

# హక్కుల పోరాటంలో వెనకడుగు వేసేదే లేదు..

**'చలో ఇందిరా పార్క్'ను విజయవంతం చేయండి! -రాజకీయాలకు అతీతంగా గిరిజన ఐక్యత చాటండి**

**ఎల్. హెచ్.పి.ఎస్ యువజన విభాగం నేత అయోధ్య శ్రీనివాస్ పిలుపు!**

**షాద్ నగర్, (ప్రజావినికిడి):** లంబాడీ హక్కుల సాధనే ఏకైక లక్ష్యంగా,పార్టీలకు అదేవిదంగా రాజకీయాలకు అతీతంగా గిరిజన సమాజం అంతా ఏకతాటిపైకి రావలసిన సమయం ఆసన్నమైందని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడు అయోధ్య శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వేదికగా జరగబోయే "గిరిజన మహాధర్నా"కు గిరిజన నాయకులు శంఖారావం పూరించారు.



LHPS యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ - షాద్‌నగర్ డివిజన్.

### రాజకీయాలు వద్దు.. గిరిజన సంక్షేమమే ముద్దు

ఈ సందర్భంగా అయోధ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, "మన హక్కుల కోసం జరిగే ఈ మహా సంగ్రామంలో రాజకీయ పార్టీల రంగులు,జెండాలు పక్కన పెట్టాలి. గిరిజన బిడ్డల భవిష్యత్తు కోసం, మన ఆత్మగౌరవం కోసం అందరం ఒక్కటిగా నిలబడాలి.చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మన ఓట్లతో గద్దెనెక్కిన వారు మనకు ఇచ్చిన మాటను తప్పితే ఊరుకునే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు.

### మరో రాణు నాయక్, స్ఫూర్తితో..

"జాగో లంబాడా!" అన్న నినాదం కేవలం ఒక పిలుపు మాత్రమే కాదని,అది లంబాడీ గూడాల ఆక్రందన అలాగే ఆత్మగౌరవ ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. మన పూర్వీకులైన సేవాలాల్ మహారాజ్,సంగా రాం వంటి వీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్క గిరిజన బిడ్డా ఈ పోరాటంలో భాగస్వామి కావాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన న్యాయమైన వాటాను సాధించుకునే వరకు ఈ రణభేరి ఆగేది లేదని స్పష్టం చేశారు.

### భారీగా తరలిరావాలని విజ్ఞప్తి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పిఎస్)శ్రేణులు, గిరిజన యువతీ యువకులు, విద్యార్థులు, మేధావులు మరియు వివిధ రంగాలలోని గిరిజన ప్రముఖులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ 'చలో ఇందిరా పార్క్' (గిరిజన మహాధర్నా) కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయవంతం చేయాలని అయోధ్య శ్రీనివాస్ హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు..

# చదరంగం క్రీడాకారులకు ప్రత్యేక శుభవార్త

## చిన్నారి బాలబాలికలకు చదరంగం పోటీల నిర్వహణ

**షాద్ నగర్ టౌన్ లెవెల్ మూడవ చదరంగం పోటీలు**

**పతంజలి యోగ సెంటర్ వేదికగా చదరంగం పోటీల నిర్వహణ**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
చదరంగం అనేది ఒక అద్భుతమైన ఎత్తుకు పైఎత్తులు వేసే ఆట. చదరంగం ఆట ద్వారా మానసిక శక్తి పెరుగుతుందని చాలామంది అభిప్రాయం. అలాంటి మానసిక శక్తి వినిపించే చదరంగం ఆటకు సంబంధించి షాద్ నగర్ లో టౌన్ లెవెల్ మూడవ చదరంగం పోటీలు నిర్వహించనున్నారు.ఈ చదరంగం పోటీలలో 7,9,11, 13,15,17 సంవత్సరాల వయసుగల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కన గల పతాంజలి యోగా సెంటర్ వేదికగా జూన్ 01వతేదీ సోమవారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, చదరంగం పోటీలలో పాల్గొని తమ అత్యున్నతమైన ప్రతిభను ప్రదర్శించాలని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ తెలిపారు. అనంతరం గెలిచిన బాలికలందరికి బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని వానరాసి జగన్ తెలిపారు. ఆసక్తికర బాలబాలికలందరూ తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరు ఆసక్తి కలిగిన చదరంగ క్రీడాకారులు ఈ ఫోన్ నెంబర్లకు 9346843126,9666723582 ఫోన్ చేసి తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ తెలిపారు.ధ




# పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ - షాద్ నగర్ మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నిక ఏకగ్రీవం**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..**









**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కో-ఆప్షన్ ఎన్నికల్లో నలుగురు కో-ఆప్షన్ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎంపిక చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మరియు ఇతర కౌన్సిలర్లు ఏకాభిప్రాయంగా వీరిని ఎన్నుకున్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కో-ఆప్షన్ సభ్యులకు సన్మానించి,వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు అనంతరం వారు కూడా ముఖ్య అతిథులను సన్మానించారు.

### కో ఆప్షన్ సభ్యులు ఎన్నికైనవారు వీరే..

కాంగ్రెస్ యువజన నాయకుడు సయ్యద్ ఖదీర్, సీనియర్ నాయకుడు సుజీవన్ వావిలాల,మాజీ కౌన్సిలర్ పులిమామిడి శ్రీలత శ్రీశైలం గౌడ్, అదేవిధంగా కాంగ్రెస్ యువ నాయకుడు చిన్న తల్లి ఉషారాణి గిద్దలూరనీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారిని కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.భవిష్యత్తులో మిగత వారికి సమయానుకూలంగా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ ఛైర్మన్ అంధే మోహన్ ముదిరాజ్, కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు. పలువురు కౌన్సిలర్లు నూతన సభ్యులను సన్మానించారు.


# వీర్లపల్లీ.. విజయీభవ...

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు విశ్రాంత ఉపాధ్యాయుడు వంగూరి గంగిరెడ్డి అభినందనలు..**

**ఎమ్మెల్యే శంకర్ పట్టదలపై ప్రశంసల వర్షం..**

**"లక్ష్మీదేవి పల్లి" పూర్తి చేసేదాకా పట్టు వదల వద్దని విజ్ఞప్తి.. తగ్గేదే లేదంటూ ఎమ్మెల్యే హామీ**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
పట్టిన పట్టు విడవకుండా నియోజకవర్గ అన్నదాతల స్వప్నమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను సహకారం చేసేందుకు కృషిచేసి నిధులు సాధించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు విశ్రాంత ఉపాధ్యాయులు, కవి,రచయిత సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా ఎమ్మెల్యే తో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత ప్రజలకు లక్ష్మీదేవి పల్లి జలాశయం ఎంతో అవసరమని, ఎందుకంటే ఇక్కడి ప్రజలు వ్యవసాయంపైనే ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు.ఈ దశలో ఎన్నికలకు ముందు జలాశయాన్ని పూర్తి చేసేందుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన హామీని నిలబెట్టుకునేలా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి భూసేకరణ కోసం 583 కోట్లు సాధించడం ప్రశంసనీయమని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఈ రిజర్వాయర్ పనులు నూటికి నూరు శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ జలాశయం పూర్తి చేయగలిగితే నియోజకవర్గంలో 50% సమస్యలకు పరిష్కారం దొరికినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో ఎమ్మెల్యే కు పూర్తిస్థాయిలో తామంతా అండగా ఉంటామని స్పష్టం చేశారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ తనకున్న మొదటి ఆశయమని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా తప్పనిసరిగా దీనిని పూర్తి చేసి రైతుల ముందుకు తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తన అండగా ఉన్న సామాజికవేత్త గంగిరెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# మాటల మనిషి కాదు..
# శంకరన్న చేతల మనిషి..

**లక్ష్మీదేవి పల్లికి ఒక లక్ష్మీ కళ.. - ప్రతిపక్షాలకు ఇది చెంపపెట్టు..**

**లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకరన్న మాటల మనిషి కాదని,చేతల మనిషి అని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ సాధన ద్వారా మరోసారి నిరూపించారని ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడా గ్రామ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ అన్నారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు సంబంధించి ప్రభుత్వం భూసేకరణకు నిర్ణయించడం, క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు.లక్ష్మీదేవి పల్లి సాధన ప్రతిపక్ష పార్టీలకు చెంపదెబ్బ లాంటిదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నిరంతరం శ్రమించి ఈ రిజర్వాయర్ ను సాధించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు ఈ జలాశయం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాటలతోనే మభ్యపెట్టింది తప్ప పనులు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యపడిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి కూలీలకు రూ.800 రోజుకు ఇవ్వాల్సిందే

**సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు**

**కార్మికులకు వేతనాలు పెంచి ఉపాధి కూలీల ను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం టంగుటూరి నరసింహారెడ్డి**

**ఉపాధిహామీ సమస్యలు ప్రభుత్వ పథకాల అమలు పై జూన్ 6న నిరసన ధర్నాలు చేస్తాం.:బుద్ధుల జంగయ్య**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రంగారెడ్డి జిల్లా సమితి జర్నల్ బాడీ సమావేశం పెన్షనర్స్ భవనం షాద్ నగర్ లో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి
పుస్తకాల నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అట్టడుగు పేదలను వదిలేసి కార్పొరేట్ శక్తులైన ఆదాని అంబానీలను అందలమెక్కిస్తుందని విమర్శించారు. పేదల పట్ల చిత్తశుద్ధి లేని కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చేముందు ప్రతి ఒక్క పేదవారి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని హామీ ఏమైందని ఆయన ఈసందర్భంగా అడిగారు
బేటి పడావో బేటి బచావో అని నినాదం చేస్తున్న నరేంద్ర మోడీజీ మీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకేఅమాయకమైన ఆడపిల్ల మీద అత్యాచారాలు చేస్తుంటే మీ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. భారతదేశ స్వతంత్ర సమరయోధుడు మాత్మ గాంధీ పేరును తొలగించి ఉపాధి హామీ పథకానికి వి బి జి రాంజీగా నామకరణం చేశావు మహాత్మా గాంధీని ఒక పక్క పొగుడుతూనే మాత్మ గాంధీ పేరుచరిత్రలో లేకుండా చేయాలని కంకణ కట్టుకున్న ప్రధాన మంత్రి ఎవరున్నారు. అంటే అది నరేంద్ర మోడీ తప్ప మరో కరు అని ఆయన దుయ్యబట్టారు. దేశ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వస్తున్న మోదీజీ నీ అసలు సంగతేందో దేశ ప్రజలు గమనిస్తున్నారని ఆయన సురకలాంటించారు.
అట్టడుగు పేదలైన ఉపాధి కూలీలకు రోజు కూలి 800 ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు పెంచుతున్నామని ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఎందుకు విస్మరించారు సమాధానం చెప్పాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు ఎన్నో పోరాటాలు చేస్తే 2005లో వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా విస్మరించి ఎత్తేసియోచటలో ఉన్నాయని
అందులో భాగంగనే ఉపాధి కూలీలకు రెండు పూటల మస్టరు ఫోటో టేశన్ఆని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.పేదలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు






పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య విమర్శించారు అట్టడుగు పేద మహిళలకు 2500 ఇస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 మాట కూడా మార్చారన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇస్తామని ఐదు లక్షల ఇస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ సమస్యలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలపై జూన్ 6న నిరసన ధర్నాలకు ఈ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ డివిజన్ ఉపాధ్యక్షులు రాజు నాయక్ ల తోపాటు జి. యాదయ్య,కే. యాదగిరి, మంజుల,చిన్న, చంద్రయ్య,శేఖర్ రెడ్డి,గౌనికాడి జంగయ్య,షాబాద్ వెంకటేష్,చేవెళ్ల స్వరూప,షబ్బీర్, లింగం తదితరులు పాల్గొన్నారు

# ఓటరు సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పట్టణ కౌన్సిలర్లకు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం..**

**మ్యాపింగ్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది జాగ్రత్త..**

**అర్హులైన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలపై అలర్ట్ ఉండండి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్ని కల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ షాద్ నగర్ లో ముమ్మరంగా సాగబోతోందనీ ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం కేంద్రం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకున్న విషయం తెలిసిందేనని అర్హులైన ఓటర్ల నమోదు,తప్పుల సవరణ,ఓట్ల తొలగింపు ప్రక్రియలపై అందరూ అలర్ట్ గా ఉండండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ కౌన్సిలరకు వార్డు ఇంచార్జ్ లకు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ ఓటర్ మ్యాప్ పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్ రైతుల కౌన్సిలర్లు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ల సవరణలో భాగంగా అర్హులైన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలు చేపడతారనీ ప్రాథమిక దశలో భాగంగా ప్రస్తుతం 'సర్' మ్యాపింగ్ ప్రక్రియను ముమ్మరంగా చేపడుతున్నారనీ త్వరలోనే 'సర్' షెడ్యూల్ మొదలవుతున్నందున బీఎల్వోలు మ్యాపింగ్ ప్రక్రి యలో వేగం పెంచారనీ దీనిపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని నిజమైన ఓటర్లు లిస్టులో ఉండేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత కౌన్సిలర్ల పై ఇతర పార్టీ నాయకుల పై ఉందని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ఓటర్లతో కొత్త జాబితా విడుదల చేయాలనే సంకల్పంతో ఎన్నికల సంఘం 'సర్'కు శ్రీకారం చుట్టిందనీ ఇందులో భాగంగా పకడ్బంధీ గా సర్వే నిర్వహించి నియోజక వర్గాల వారీగా ఓటరు జాబితాలను తయారు చేయడం కోసం ముందుగా మ్యాపింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపడతారనీ ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31న ప్రకటిస్తారన్నారు. తుది ఓటర్ల జాబితాలను అక్టోబర్ 1న విడుదల చేస్తారనీ, మ్యాపింగ్ ప్రక్రియను ప్రతి శాసనసభ నియోజక వర్గానికి ఒక ఎలక్టోర ల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) పర్యవేక్షిస్తున్నారన్నారు. వీరికి తోడుగా ప్రతి మండలానికి ఒక ఏఈఆర్వో (తహసీల్దార్) పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారనీ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను త్వరలో ముగించడం ద్వారా 'సర్'ను ప్రారంభించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారనీ దీనిపై పూర్తిగా సమీక్షించి బాధ్యతలు తీసుకొని ప్రతి ఒక్కరు మధురైతంగా వ్యవహరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కౌన్సిలరకు వార్డు ఇంచార్జ్ లకు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ ఓటర్ మ్యాప్ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, కౌన్సిలర్ బచ్చలి నరేష్,శిరీష అనిల్ కుమార్,రాజు నాయక్, కొప్పున్నూరి ప్రవీణ్ కుమార్, శ్రావణి,దిలీప్, రిజ్వాన బేగం, మరియ బేగం, నిజియ బేగం సంతోషి భాయి, అగ్గనూర్ విశాల,పెంటయ్య , మురళీమోహన్ (అప్పి),నాగమణి, బీరప్ప, జయప్రకాష్, శ్రీశైలం గౌడ్, భాగ్యలక్ష్మి, మంజుల,శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్. ఇబ్రహీం,సర్వర్ పాషా,సాదిక్, ముబారక్ అలీఖాన్,సయ్యద్ ఖదీర్,సుజీవన్, మంగ మధు, అర్జున్ లక్ష్మణ్, బీరప్ప,శంకర్, రమేష్,మనీష్, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కంటే ఎక్కువగా చెల్లించేందుకు చర్యలు

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి..**

**294 మంది రైతుల నుండి 30 వేల బస్తాల ధాన్యం సేకరణ**

**షాద్ నగర్ మార్కెట్ యార్డులో రైతులకు పూర్తిగా అండగా నిలిచిన పాలకవర్గం**

**అకాల వర్షాలకు మార్కెట్లో స్థితిగతులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసే విధంగా పూర్తిస్థాయిలో పాలకవర్గం చర్యలు తీసుకోవడం జరిగిందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర డైరెక్టర్లు స్పష్టం చేశారు. సోమవారం మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు మార్కెట్ యార్డును ప్రత్యేకంగా పరిశీలించారు.

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి, షాద్ నగర్ మార్కెట్ యార్డునకు నేడు 294 మంది రైతులు దాదాపు 30,000 ధాన్యము బస్తాలను మార్కెట్ యార్డునకు తీసుకురావడం జరిగినదనని వారు తెలియజేశారు. ఆకాల వర్షము కారణముగా మార్కెట్ యార్డునకు వచ్చిన ధాన్యము పాక్షికముగా తడిచిపోవడం వల్ల ఇట్టి తడిచిపోయిన ధాన్యమును కొనుగోలు దారులు కొనక పోవడంతో పాలకవర్గము ఇట్టి విషయమును తెలుసుకొని రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యముతో పాలకవర్గం మార్కెట్ యార్డులో పర్యటించి దీనిపై ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నట్లు మీడియాకు ప్రకటించారు. పాలక కమిటీ సభ్యులు టి.కరుణాకర్, ఎల్.భరత్,టి. సందీప్,టి.నవీన్ కుమార్ మార్కెట్ కమిటి సెక్రటరి ఎన్.శ్రీనివాస్ తదితర బృందం కమీషన్ ఏజెంట్లతో మరియు కొనుగోలు దారులతో సమావేశమును ఏర్పాటు చేసి మార్కెట్ యార్డులో పాక్షికముగా తడిచిపోయిన ధాన్యమును పూర్తిగా ప్రభుత్వ మద్దతు ధర కంటే అధికముగా అనగా పచ్చి ధాన్యమునకు రూ. 2400 మరియు ధాన్యము తడవకుండా తేమ తక్కువగా వున్న ధాన్యమునకు రూ.2600 లకు రైతులకు చెల్లించుటకు గాను నిర్ణయించి కొనుగోలుదారులచే కొనుగోళ్ళను పూర్తి చేయించడం జరిగినదనీ వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొందూరు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖదీర్, మహబూబ్ తదితరులు ఉన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో చిన్న కష్టం కూడా రానివ్వమని వచ్చిన ఎదుర్కొనే సత్తా ప్రభుత్వానికి



ఉందని తెలిపారు. రైతులను ఉసిగొలిపి రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతుల కష్టాలు తమకు తెలుసని రైతులను పూర్తిగా ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, షాద్ నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రైతులకు బాసటగా నిలుస్తామని వారు ప్రకటించారు. ఈ సమావేశములో ప్యాపారస్థులు, కమీషన్ దారులు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# న్యాయ కళాశాల ఏర్పాటుకు కృషి చేయండి : ఎమ్మెల్యే కు వినతిపత్రం


**తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం అందజేసిన గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య**



**వాజేడు,మే 26,(ప్రజావినికిడి):** భద్రాచలం కేంద్రంగా ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, సోమవారం నాడు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకట్రావుకి గోండ్వానా సంక్షేమ పరిషత్ రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సోందే వీరయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోందే వీరయ్య మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంత చట్టాలను రోజురోజుకీ ఈ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.

చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కావాలని, ఆదివాసి యువత కూడా న్యాయ విద్య నేర్చుకుంటే ఏజెన్సీ ప్రాంత చట్టాలపై యువకులకు గట్టిపట్టు ఉంటుందని,ఈ ప్రాంత చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు న్యాయ కళాశాల ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను అమలు చేసే దిశగా యువత న్యాయ విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఏజెన్సీలో రోజురోజుకి వలస గిరిజనేతరుల అరాచకాలు మితిమీరుతున్నాయని,వెంకటాపురం మండలంలో తల్లడి రాంబాబు కుటుంబం పై మే 18న ఇంటిపై గిరిజనేతరుల దాడి నిదర్శనమనీ అన్నారు. ఇలాంటి ఘటనలు మరిన్ని జరగకుండా ఉండాలంటే,ఆదివాసి యువత కూడా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని ఉద్యమాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. మన ప్రాంతంలో విద్యావ్యవస్థ కూడా రోజురోజుకు కుంటూ పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఆదివాసి యువత విద్యారంగంలో రోజురోజుకీ వెనక పడుతున్నారని,ఆదివాసి యువత ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ చట్టాలపై శ్రద్ధ చూపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చట్టాలు ఇంప్లిమెంట్ చేసే విధంగా చిత్తశుద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో కూడా ఈ డిమాండ్ ని లేవనెత్తాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని సొంది వీరయ్య,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వివరించారు. రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,సన్యాసి, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో పచ్చి రొట్ట విత్తనాలు




| క్రమ సంఖ్య | పంట | సంచి బరువు | మొత్తం ధర | సబ్సిడీ % | సబ్సిడీ మొత్తం | రైతు చెల్లించాల్సిన ధర |
|---|---|---|---|---|---|---|
| 1 | జీలుగ | 30 కిలోలు | రూ. 4,905 | 50% | రూ.2,452.50 | రూ. 2,452.50 |
| 2 | జనుము | 40 కిలోలు | రూ. 6,220 | 50% | రూ. 3,110 | రూ. 3,110 |
| 3 | పిల్లిపెసర | 20 కిలోలు | రూ. 3,990 | 50% | రూ. 1,995 | రూ.1,995 |



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫరూఖ్ నగర్ మండలంలో పచ్చి రొట్ట విత్తనాలు అయినటువంటి జనుము జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఫరూఖ్ నగర్ మండలానికి మొదటి విడతలో 332 బ్యాగుల జీలుగలు,200 బ్యాగుల జనము విత్తనాలు వచ్చాయని డి సి ఎం స్ చించోడ్ అదేవిదంగా ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం ఫరూఖ్ నగర్, మొగిలిగిద్ద ద్వారా వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, ఒకొక్క జనము బ్యాగ్ 40 కేజీలు ఉంటుందని ,40 కేజీల బ్యాగు పూర్తి ధర 6220 కాగా ప్రభుత్వం దీన్ని 50% సబ్సిడీతో 3110 రూపాయలకు అందించడం జరుగుతుంది, అదే విధంగా ఒక్కో జీలుగ బ్యాగ్ 30 ఎస్త్రం ఉంటుంది, పూర్తి ధర 4905 ఉండగా 50% సబ్సిడీ తో 2452అందించడం జరుగుతుంది చెప్పారు. ఆసక్తిగల రైతులు ఆధార్ కార్డు అలాగే పాస్ పట్టాదారు పాస్ పుస్తకం తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి జనుము విత్తనాలు పొందగలరని చెప్పడం జరిగింది.

# తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వేలాది వడ్ల బస్తాలు తడిసిపోవడం అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. తడిసిన వడ్లను నాణ్యత పేరుతో తిరస్కరించకుండా ప్రత్యేక నిబంధనలతో కొనుగోలు చేయాలని,స్థానిక రైస్ మిల్లర్ల సహకారంతో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మార్కెట్ యార్డులో తాత్కాలిక షెడ్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేసి మిగిలిన ధాన్యాన్ని రక్షించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఆర్థిక నష్టం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. “రైతు నష్టపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. రైతులను ఆదుకోవడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం” అని ఆయన పేర్కొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**షాద్ నగర్ 11వ వార్డు మహిళా కౌన్సిలర్ పిల్లి శారద**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తన వార్డులో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తన ఆహ్వానించకుండా అవమానించి విస్మరించారని ప్రోటోకాల్ నిబంధనను పాటించలేదని ఆరోపిస్తూ షాద్ నగర్ పట్టణంలోని 11 వ వార్డు బిఆర్ఎస్ మహిళా సభ్యురాలు పిల్లి సరదా శేఖర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అదేవిధంగా అదనపు కలెక్టర్లకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్ జిల్లా కలెక్టర్ ను కలుసుకొని ఫిర్యాదు పత్రాన్ని అందజేసినట్లు మీడియాకు ప్రకటన విడుదల చేశారు ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడ్డ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో కోరారు. తన వార్డు పరిధిలో హెచ్ఎండిఏ నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు వచ్చారని ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించకుండా తనకు సమాచారం ఇవ్వలేదని కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే వార్డు పరిధిలోకి ఈ పనులు రావు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని శారద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

# 13వార్డు కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీ ఖాన్ నేతృత్వంలో కొత్త బోర్‌వెల్ మోటార్ ఏర్పాటు



**షాద్‌నగర్,(ప్రజావినికిడి);** షాద్ నగర్ మున్సిపాలిటీ 13వ వార్డులో ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా నూతన బోర్ పంప్ సెట్ కు సంబంధించిన మరమ్మత్తు పనులు చేపట్టి కొత్త మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వార్డు కౌన్సిలర్ రిజ్వానా అలాగే కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది

గత కొన్ని రోజులుగా బోర్‌వెల్ మోటార్ సరిగా పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా,సమస్యను గుర్తించిన వెంటనే నాయకులు స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టించారు. అనంతరం కొత్త మోటార్‌ను అమర్చి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.

ఈ సందర్భంగా స్థానికులు స్పందిస్తూ,ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న వార్డు కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## గ్రామ సమఖ్య భవనాలకు శంఖుస్థాపన చేసిన సర్పంచ్



**వాజేడు,మే 26,(ప్రజావినికిడి):**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా సోమవారం మహిళా మండలి పొదుపు డ్వాక్రా మహిళా సంఘాలు ఆధ్వర్యంలో సమవేశం నిర్వహించారు. గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొదెబోయిన భరత్ కుమార్,కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో ఈ సమవేశం జరిగింది గ్రామపంచాయతీలో గ్రామ సమఖ్య భవనాలు మూడు మంజూరు కావడంతో గుమ్మడిదొడ్డి, ఇప్పగూడెం, సుందరయ్య కాలనీ గ్రామాల్లో గ్రామ సమఖ్య భవనాలకు సర్పంచ్ భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో వివోలు మహిళా సంఘాలు గ్రామస్తులు యూత్ పాల్గొన్నారు.

## రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణికి(101)ఫిర్యాదులు..





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (101) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-37,ఇతర శాఖలు-64, మొత్తం దరఖస్తులు 101 అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి (లోకల్ బాడీస్) వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోచేరిన బి.ఎన్.రెడ్డి డివిజన్‌కు చెందిన యువకులు



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఎన్.రెడ్డి డివిజన్‌కు చెందిన పలువురు యువకులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పార్టీలో చేరిన యువకులకు పార్టీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.పార్టీలో చేరిన యువకులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు అనిల్ చౌదరి,ఉద్యమకారులు మాధవరం నరసింహారావు, గడ్డం మల్లేష్ గౌడ్,నక్క వెంకటస్వామి,అర్జున్ గౌడ్,మనోజ్ గౌరిశెట్టి,కొంగర మహేష్,కొంగర నరేష్ అలాగే పార్టీలో చేరిక అయిన యువకుల్లో సురేష్ రెడ్డి,కిరణ్ నేత మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

### కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, మే 25,(ప్రజావినికిడి):**



శంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి. పెంచిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. కాగా ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.

# ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే శంకర్..**

**సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చలు..**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్నారన్న ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు మాకొద్దు అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేరుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు.ఈ ప్రాంత ప్రయోజనాలు సురక్షిత వ్యవహారాలపై ఉపముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. సిద్దాపూర్ గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు 252,278 అదేవిదంగా 361 గల 330-34 గుంటల ఎకరాల ప్రభుత్వ భూమిని,ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయడం కోసం టీజీఐఐసీ ఇప్పటికే సేకరించినట్లు మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సమీక్షా సమావేశంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఒక ఎకో టౌన్ ను ఏర్పాటు చేయాలని ప్రతి పాదిస్తున్నట్లు ప్రకటించారని మా



నియోజకవర్గ ప్రజల దృష్టికి వివిధ వార్తా నివేదికల ద్వారా వచ్చిందనీ పై వార్తల కారణంగా, సిద్దాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు రీసైక్లింగ్ మరియు విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు,ద్రవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్లు,రీసైక్లింగ్ ప్లాంట్లు అలాగే ఇతర సంబంధిత సౌకర్యాలను ఏర్పాటు చేయవచ్చనే తీవ్ర ఆందోళన మరియు భయాన్ని వ్యక్తం చేస్తున్నారనీ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తారన్న అంశం సరైనది కాదని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. ఇటువంటి కార్యకలాపాల వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ క్షీణత, ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తి, తద్వారా వ్యవసాయం, భూగర్భ జలాలు, స్థానిక నివాసితుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈకో టౌన్ కు బదులుగా, మొదట ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్క్‌నే కొనసాగించాలని సిద్దాపూర్ మరియు సమీప గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. ఎందుకంటే, ఇండస్ట్రియల్ పార్క్ ప్రజలలో పర్యావరణ భయాలను కలిగించకుండా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మరియు పారిశ్రామిక అభివృద్ధిని కల్పిస్తుంది.పైన పేర్కొన్న ప్రజా ఆందోళనలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, సిద్దాపూర్ గ్రామంలో ఈకో టౌన్ ఏర్పాటు ప్రతిపాదనను దయచేసి పునఃపరిశీలించి, టీజీఐఐసీ మొదట ప్రతిపాదించిన విధంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొదట అందరూ భావించినట్లు ఈ ప్రాంతంలో ఇండస్ట్రీయల్ పార్క్ కు ప్రజలు సముచితంగా ఉన్నారని డంపింగ్ యార్డ్ మాత్రం ఎట్టి పరిస్థితిలో ఉందని ఎమ్మెల్యే కరాకండిగా ఉపముఖ్యమంత్రికి తెలియజేసినట్లు తెలిపారు.

# నూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**

పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి అలాగే శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలలో నూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమార్ధవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగింది. అదే విధంగా నేటి (సోమవారం) నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం





కాపాడుకోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.అంగన్ వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు,శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు.అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ మన శరీరం మనం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు.మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ది దారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లకు సంబందించిన ఆహార పదార్ధాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు అదేవిదంగా న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది.హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు అలాగే కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది.గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు,వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ/డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, జిఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, డైరెక్టర్

వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్

అనిత,పిడి మెప్మా,సిడిపిఓ శాంతి కుమారి,7 ప్రాజెక్టు ల సిడిపిఓ లు,సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు,డి డబ్ల్యు ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ ప్రక్షాళనకు పక్కా ప్రణాళిక

**రాజమండ్రిలో జనసేన క్యాడర్ తో పవన్ సమావేశం**

**ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యలపై స్పందన**

**పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై ఆగ్రహం**

**ఇక ఉపేక్షించేది లేదని స్పష్టీకరణ**

**రాజమండ్రి మే 25,(ప్రజావినికిడి):**

రాజమండ్రిలో పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా, ఆవేశంగా ప్రసంగించారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసం కాదని, ప్రజలకు సేవ చేసేందుకేనని పునరుద్ఘాటించారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కరెంట్, రోడ్లు లేని మారుమూల గ్రామానికి ఆ సౌకర్యాలు కల్పించినప్పుడు కలిగే సంతృప్తి, ఆస్కార్ అవార్డు కంటే గొప్పదని అన్నారు. డోలీ మోతలతో ప్రాణాలు కోల్పోతున్న గిరిజనులకు రోడ్డు వేయగలిగితే అది ప్రపంచ స్థాయి గుర్తింపు కంటే ఎక్కువ తృప్తినిస్తుందన్నారు.

“భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి త్యాగధనుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చాను. వారికి ఏ పదవులు ఉన్నాయి? దేశం కోసం వారు చేసిన త్యాగమే వారిని ప్రజల గుండెల్లో నిలిపింది. అలాంటి స్ఫూర్తితోనే నేను పనిచేస్తున్నాను“ అని పవన్ వ్యాఖ్యానించారు.

**ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది.. కానీ..!**

ఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా



ఉందన్నారు.

“ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?“ అని పవన్ మండిపడ్డారు.

**లసహనానికి కాలం చెల్లింది.. ఇక నేనేంటో చూపిస్తా!**

గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. “నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి“ అని గట్టిగా హెచ్చరించారు.

**పార్టీ ప్రక్షాళనకు పక్కా ప్రణాళిక.. ఆగస్టు 14 డెడ్‌లైన్**

పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు పవన్ ప్రకటించారు. “రాబోయే రోజుల్లో 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు ప్రత్యేక కమిటీలను పంపుతున్నాను. వీరు నాయకులను ఎంపిక చేయరు, క్షేత్రస్థాయిలో పనిచేసిన నిజమైన కార్యకర్తలు, సాధక్స్‌ను గుర్తిస్తారు. ప్రతి నియోజకవర్గంలో పనిచేసే వారి జాబితాను సిద్ధం చేస్తారు. నా లక్ష్యం ఒక్కటే.. ఆగస్టు 14 స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మన పార్టీ కార్యవర్గం జెండా ఎగురవేయాలి. అంత పటిష్ఠంగా పార్టీని నిర్మించబోతున్నాను. వ్యూహం నేను రచిస్తాను, మీరు ఆచరించండి. ఇకపై నన్ను ప్రశ్నించవద్దు. సేనానిగా నేను చెప్పింది వినండి“ అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**శత్రువు బలంగా ఉన్నప్పుడే కొడతా.. అది నా నైజం**

తన రాజకీయ నైతికతను వివరిస్తూ, శత్రువు బలహీనంగా ఉన్నప్పుడు దాడి చేయడం తన నైజం కాదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. “ఒకరు జైల్లో ఉన్నప్పుడు మనం బలపడదామని నేను అనుకోను. అదే నిజమైతే చంద్రబాబు గారు జైల్లో ఉన్నప్పుడు నేను ముఖ్యమంత్రి అయిపోవచ్చని అనుకోవాలి కదా! నా విలువలు అలాంటివి కావు. శత్రువు బలంగా ఉన్నప్పుడే నేను పోరాడతాను, బలంగానే కొడతాను. అంతేగానీ, బలహీనంగా ఉన్నప్పుడు దెబ్బతీయను. అందరూ ఆరోగ్యంగా, బలంగా ఉండండి, అప్పుడు తలపడదాం. నీ సామర్థ్యం ఎంత వరకు ఉందో అంత యుద్ధం చేస్తాను... అది ఆ నైజం“ అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, జనసేన బలాన్ని బలంగా ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.



# ప్రజావాణి ఫిర్యాదులపై అధికారుల అలసత్వం..



## అధికారులకు కాలక్షేపంగా మారిన ప్రజావాణి..

### ఫిర్యాదుల స్వీకరణ తప్ప పరిష్కారం లేని కార్యక్రమం..

### "మాటలు కాదు.. పని చేయండి" అంటూ జిహెచ్ఎంసి అధికారులపై మండిపడ్డ ఫిర్యాదుదారులు..

### ఎన్నిసార్లు ఆఫీసుకు ఫిర్యాదు చేయాలి అంటూ ప్రశ్నించిన లాయర్ నాగిళ్ల శ్రీనివాస్..

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
జిహెచ్ఎంసి అధికారుల పనితీరుపై ప్రజల ఆగ్రహం రోజురోజుకూ తీవ్రంగా పెరుగుతోందనే దానికి సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. ఇప్పటికే నాలుగు నుంచి ఐదు సార్లు అంతకంటే ఎక్కువ ఫిర్యాదులు ఇచ్చినా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదుదారులు ప్రజావాణిలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోయినా "సాల్వ్ అయింది" అంటూ తప్పుడు మెసేజ్లు పంపిస్తున్నారని బాధితులు మండిపడ్డారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త,లాయర్ నాగిళ్ల శ్రీనివాస్ అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజావాణిలో కూర్చొని కూల్ డ్రింక్స్,స్నాక్స్ తింటూ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా హేళన చేస్తున్నారు.పబ్లిక్ టాక్స్‌తో మీ జీతాలు వస్తున్నాయి. మేము నాలుగైదుసార్లు తిరిగిన మీరు పని చేయకుంటే మా ఓపిక ఎలా ఉంటుందో మీకు తెలుసా.? మాటలు బంద్ చేసి పని చేయండి" అంటూ ఉన్నత అధికారులను ప్రజలు నిలదీశారు.

### హైదరాబస్తీలో అక్రమ నిర్మాణాల దందా

సికింద్రాబాద్ కవాడిగూడ సర్కిల్ పరిధిలోని హైదరాబస్తీలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని నాగిళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ భవనాలు నిర్మిస్తున్నారని, ప్రభుత్వ లీజ్ ల్యాండ్ స్థలాలలో ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది బిల్డర్లు జిహెచ్ఎంసి అధికారులను మేనేజ్ చేస్తూ ఫ్లోర్ వారీగా డబ్బులు ముట్టజెప్పి



ప్రభుత్వ లీజ్ ల్యాండ్ స్థలంలో అక్రమ నిర్మాణం

అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు.

### హైకోర్టులో కేసులు నడుస్తున్నా చర్యలు లేవు

జిహెచ్ఎంసిలో అవినీతి అధికారుల ముందు కోర్టు ఆదేశాలు కూడా పనిచేయడం లేదు కేవలం ధనార్జన లక్ష్యంగా కోర్టు ఆర్డర్లను పక్కనపెట్టి అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రజలు ఫిర్యాదులు ఇస్తే అధికారులు సమస్య పరిష్కారం కాకముందే 'సాల్వ్ అయింది'అంటూ తప్పుడు మెసేజ్లు పంపుతున్నారు. ఇది మొత్తం ఒక గేమ్‌లా మారిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. సాక్షాత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ శాఖ పూర్తిగా అవినీతిమయం కావడంపై ముఖ్యమంత్రి అభిమానులు కూడా ఆంధ్రుల వ్యక్తం చేస్తున్నారు.

### లంచాలకే అధికారుల మెతక వైఖరి..

జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ అధికారులు కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోకపోవడానికి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న అధికారులకు లంచాలు అందుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. "కింద స్థాయి అధికారుల నుంచి వచ్చే మామూళ్లకు ఆశపడి జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ అధికారులు మెతక వైఖరి అవలంబిస్తున్నారుఅందుకే అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు" అని నాగిళ్ల శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సమస్యలు తీర్చాలని
ప్రజలు 10 నుంచి 15 సార్లు ప్రజావాణి చుట్టూ తిరుగుతున్నా అధికారులు మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ పాలన ఇలా కొనసాగితే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుంది అని ఆయన హెచ్చరించారు.

### ఫోన్లు డిపాజిట్ చేయించడంపై అనుమానాలు..

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో
ప్రజావాణికి వచ్చే వారితో మొబైల్ ఫోన్లు డిపాజిట్ చేయిస్తున్నారని, దీనిపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "ప్రజలు తిరగబడితే వీడియోలు బయటకు రాకూడదనే ఉద్దేశంతో ఫోన్లు తీసుకుంటున్నారుఆ గదిలో కెమెరాలు కూడా ఉండవు.ప్రజలకు పారదర్శకత ఎక్కడ.? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందించాలి కానీ దానిని మరిచి అధికారులు ఫోన్లు దాచి పెట్టడం వాళ్ళ అవినీతిని బయటకు రాకుండా అడ్డుకోవడం జరుగుతుందని మండిపడ్డారు. జిహెచ్ఎంసి కమిషనర్ ప్రజావాణికి అసలు రారని వచ్చిన ఒకరోజు ఏదో చిన్న ముచ్చటి చెప్పి వెళ్లిపోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ప్రధాన కార్యాలయంలో ఉన్న మీడియా కూడా జిహెచ్ఎంసి లో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకురాక పోవడం చూస్తుంటే బాధాకరంగా ఉందన్నారు.

### అధికారుల సస్పెన్షన్‌కు డిమాండ్..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న ప్రతి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోఅక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజల ఫిర్యాదులను పక్కనపెట్టి అవినీతి అధికారులకు మూటలు కట్టడం ప్రభుత్వానికి తగదని ప్రభుత్వ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. అవినీతికి అక్రమాలకు సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్, జోనల్ సి పి, కవాడిగూడ సర్కిల్ సిబ్బంది, అధికారులు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో పాటు సంబంధిత డిప్యూటీ కమిషనర్ పుష్పలతను వెంటనే సస్పెండ్ చేయాలని నాగిళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.అక్రమ కట్టడాలను కూల్చివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.డిప్యూటీ కమిషనర్ పుష్పలత పూర్తి బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని పత్రికల్లో ఆమె అవినీతిపై కథనాలు వస్తే రిపోర్టర్లను కూడా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారుల అవినీతిని ప్రశ్నించే మీడియాపై అధికారులు మండిపడడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతి చేసే అధికారులు జిహెచ్ఎంసిలో చాలామంది ఉన్నారని వాళ్లపై చర్యలు తీసుకునే దమ్ము కమిషనర్కు ఉందా అన్నారు.ప్రజావాణిలో వినిపించిన ఈ ఆగ్రహ స్వరాలు ఇప్పుడు జిహెచ్ఎంసి పాలనపై మరోసారి తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన వేదికగా ఉండాల్సిన ప్రజావాణి, ఫిర్యాదుదారుల ఆవేదన వేదికగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి

---



# రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం

## విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ లో చంద్రబాబు

### రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం -వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం

### విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం -దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం

**అమరావతి, మే 25,(ప్రజావినికిడి):**
:రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ - 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38



పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించు కుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ - 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగిం చుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. రూ.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామని చెప్పుకొచ్చారు.

---

# ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్ధం

### కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు

### బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

**ఖమ్మంమే 25,(ప్రజావినికిడి):**



దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేందప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఎ÷-లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్మగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ - ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామచంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు. ఆరునెలల్లో రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేశామని తెలిపారు.

# కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

**మే 25,(ప్రజావినికిడి):**
భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పరా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్ధకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకలు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని




వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజరానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పుకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్-జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా. సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు. అంతవరకు మంచిదే అయినా, ఆయన గతమంతా ఆప్‌లో పనిచేసిన అనుభవాన్ని మరువ రాదు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద ఫాలోయింగ్ ఉన్నట్లుగా తేలింది. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్ధాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ బొద్దింకల పార్టీ నిలదీయగలిగితే మంచిదే. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి వారి కార్యాచరణ ముఖ్యం. సమాజంలో పెరుగు తున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను సంస్కరించేందుకు యువత నడుం బిగించాలి. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకర మైన వేదిక అవసరం ఉంది. దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులను ఎంతమాత్రం క్షమించ రాదు. వారు ఏ పార్టీ వారైనా నిలదీయల్సిందే. ప్రజల ముందు దోషులగా నిలబెట్టాల్సిందే. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా నిలదీయాల్సిందే. నేర చరిత్రలేని నాయకులు చట్టసభల్లో ఉండాలి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించటం నేర్చుకున్నప్పుడే భారత ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రశ్నించడం మంచిదే అయితే, అనేక అంశాలను ప్రశ్నించడం ఎజెండాగా చేసుకుంటే మంచిది. అంతే తప్ప మరో రాజకీయ పార్టీ సృష్టించిన వేదిక ద్వారా చేయడం మాత్రం సరికాదు.

## కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు -తిప్పి కొట్టిన అభిజిత్ దీప్కే

**న్యూఢిల్లీమే 25,(ప్రజావినికిడి):**


కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సిజెపి ఫాలోవర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్తాన్, జార్జ్ సోరోస్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సిజెపి ఫాలోవర్లను పాకిస్తాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఆ వివరాల ప్రకారం, 94 శాతానికి పైగా ఫాలోవర్లు భారతదేశానికి చెందినవారేనని అభిజీత్ తెలిపారు. భారత యువతను పాకిస్తానీయులుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎందుకు ముద్ర వేస్తున్నారని అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ కేంద్ర మంత్రి రిజిజు మరో పోస్టు చేశారు. 'పాకిస్తాన్, జార్జ్ సోరోస్ వర్గాల నుంచి సోషల్ మీడియాలో ఫాలోవర్లను సంపాదించుకోవాలనుకునే వారిపై నాకు జాలి వేస్తోంది. భారతదేశంలో తగినంత జనాభా, 'అత్యంత చురుకైన యువత ఉన్నారు. వారు నిజమైన, విలువైన అనుచరులుగా ఉండగలరు. గుర్తింపు కోసం దేశ వ్యతిరేక శక్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలు నిలిపేశారు.

-------

## పాక్ మధ్యవర్తిత్వంపై భారత్‌కు అభ్యంతరం లేదు

### అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో



**న్యూఢిల్లీ,మే 25,(ప్రజావినికిడి):**అమెరికా-ఇరాన్ శాంతి చర్చల్లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరమూ లేదని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారతదేశంలో ఉన్న రుబియో మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో మాట్లాడిన రుబియో.. భారత్, పాక్ సంబంధాల గురించి స్పందించారు. 'భారత్‌కు పాకిస్థాన్ విషయంలో ఉన్న ప్రధాన ఆందోళనలు ఉగ్రవాద సంస్థల గురించే. వాటికి ఇరాన్ చర్చల్లో పాకిస్థాన్ పాత్రతో సంబంధం లేదు. పాక్ భూభాగం నుంచి పనిచేస్తూ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న సాయుధ ఉగ్రవాద బృందాల గురించే ఇండియన్లు ఎక్కువగా మాట్లాడతారు. వారు దాని గురించే ఎప్పుడూ ఆందోళన చెందుతూ ఉంటారు. కానీ ఇరాన్ విషయంలో మధ్యవర్తిత్వం గురించి ప్రస్తావన రాలేదు. దాని గురించి వారు ఫిర్యాదు చేస్తారని నేను అనుకోను' అని రుబియో పేర్కొన్నారు. ‡ారతదేశం అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామి అని, ప్రముఖ వాణిజ్య భాగస్వామి అని రుబియో అభివర్ణించారు. 'ఈ బంధం బలంగా కొనసాగుతుందని నేను భావిస్తున్నాను. ప్రస్తుత అమెరికా పరిపాలన ముగిసేనాటికి రెండు దేశాల మధ్య బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను' అని రుబియో అన్నారు.

--------------------

## రియల్ ఎస్టేట్ రంగంలో ఎక్సలెన్స్ అవార్డులు...

**విజేతలు వీరే!**

**ముంబైలోని వెస్టిన్ హోటల్‌లో ఘనంగా 'రియల్ ఎస్టేట్ క్వాలిటీ ఎక్సలెన్స్ అవార్డ్స్' ప్రదానం**

**ప్రముఖ బాలీవుడ్ నటి భాగ్యశ్రీ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాల అందజేత**

**యాడ్‌సింక్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో, టైమ్స్ నౌ మీడియా భాగస్వామ్యంతో కార్యక్రమం**

**ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రత్యేక ప్యానెల్ చర్చ**

**మే 25,(ప్రజావినికిడి):**
భారత రియల్ ఎస్టేట్ రంగంలో అత్యుత్తమ ప్రతిభ, నాణ్యతా ప్రమాణాలను గౌరవించేందుకు ఉద్దేశించిన 'రియల్ ఎస్టేట్ క్వాలిటీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' కార్యక్రమం ముంబైలో అట్టహాసంగా జరిగింది. ఇటీవల ఇక్కడి వెస్టిన్ హోటల్‌లో జరిగిన ఈ వేడుకకు రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖులు, డెవలపర్లు, నిపుణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటి భాగ్యశ్రీ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు అవార్డులు అందజేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

దుబాయ్‌కు చెందిన యాడ్‌సింక్ అడ్వర్టైజింగ్ ఎల్ఎల్‌సి ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, టైమ్స్ నౌ మీడియా పార్టనర్‌గా వ్యవహరించింది. ఈ సందర్భంగా "యుద్ధం, ఆర్థిక మార్పులు మరియు పెట్టుబడులు: రియల్ ఎస్టేట్ రంగంలో నావిగేట్ చేయడం" అనే ఆసక్తికర అంశంపై ఒక ప్రత్యేక ప్యానెల్ చర్చ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులు రియల్ ఎస్టేట్ రంగంపై



చూపిస్తున్న ప్రభావం, భవిష్యత్ అవకాశాలపై నిపుణులు తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. మలిథా ఫెర్నాండెజ్ ఈ కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించారు.

ఈ వేడుకలో భాగంగా రియల్ ఎస్టేట్ రంగంలో వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంస్థలకు, వ్యక్తులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ప్రధాన అవార్డు విజేతల పూర్తి జాబితా:


బెస్ట్ ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ లాంచ్: ది అరీనా ఎట్ హిరానందానీ ఫార్చ్యూన్ సిటీ, పన్వేల్
రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్: హబ్‌టౌన్ సెలెస్టే, హబ్‌టౌన్ లిమిటెడ్
గోల్డ్ స్టాండర్డ్ ఇన్ అఫర్డబుల్ లగ్జరీ: రేమండ్ ది అడ్రస్ బై గౌతమ్ సింఘానియా, రేమండ్ రియాల్టీ లిమిటెడ్
ఐకానిక్ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్: కెవెంటర్ వన్, కెవెంటర్ రియాల్టీ
బెస్ట్ లైఫ్‌స్టైల్ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్ (రెసిడెన్షియల్): జెన్ విస్టాస్ రియాల్టీ వెంచర్స్ ఎల్ఎల్‌పి
ఎమర్జింగ్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్: వీబీ గ్రూప్
బెస్ట్ కమర్షియల్ ప్రాజెక్ట్ (నెరుల్): ఆరా వెర్టెక్స్, ఆరా రియల్టర్స్
డెవలపర్ ఆఫ్ ది ఇయర్ ఇన్ రీడెవలప్‌మెంట్: డీజీఎస్ టౌన్‌షిప్
బెస్ట్ సీఈఓ ఆఫ్ ది ఇయర్: రాధేశ్యామ్ ఖేతాన్, కెవెంటర్ రియాల్టీ
బెస్ట్ డిజైన్డ్ లగ్జరీ హౌసింగ్ (నాన్-మెట్రో): కీస్టోన్ ఎలివేట్, కీస్టోన్ కమ్యూనిటీస్ ఎల్ఎల్‌పి
బెస్ట్ రీడెవలప్‌మెంట్ డెవలపర్: సూర్యకాంత్ కకాడే అండ్ అసోసియేట్స్
మోస్ట్ ప్రామిసింగ్ అప్‌కమింగ్ బిల్డర్ (యూత్): అర్జున్ కంధారి, బి. కంధారి గ్రూప్
బ్రాండ్ ఆఫ్ ది ఇయర్ 2026: స్మార్ట్‌వరల్డ్ డెవలపర్స్
రియల్టర్ ఆఫ్ ది ఇయర్: అమన్ ఎస్టేట్స్
ఐకానిక్ లీడర్ ఆఫ్ ది ఇయర్: కుశాల్ షా, హబ్‌టౌన్ లిమిటెడ్
రియల్ ఎస్టేట్ కంపెనీ ఆఫ్ ది ఇయర్: రుద్రామార్ గ్రూప్
బెస్ట్ బిజినెస్ వుమన్ అవార్డ్: పింకీ కంధారి, బి. కంధారి గ్రూప్

వీరితో పాటు క్వాలిటీ కల్చర్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎమర్జింగ్ బ్రాండ్, ఎథికల్ బ్రాండ్ వంటి ఇతర విభాగాల్లో కూడా పలు సంస్థలు, వ్యక్తులు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమం రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ఆవిష్కరణలను, నాణ్యతను ప్రోత్సహించడంలో కీలక ముందడుగు అని నిర్వాహకులు తెలిపారు.

## రికార్డులు బద్దలుకొట్టినా.. ఆటోలోనే ప్రయాణం..

### భారత పోల్ వాల్టర్ల దుస్థితిపై దుమారం

**మే 25,(ప్రజావినికిడి):**
ఫెడరేషన్ కప్ 2026లో భారత పోల్ వాల్ట్ అథ్లెట్లు దేవ్ కుమార్ మీనా, కుల్దీప్ కుమార్ కొత్త చరిత్ర సృష్టించారు. జాతీయ రికార్డును బద్దలుకొట్టి సత్తా చాటారు. అయితే, ఒకవైపు వారి ప్రతిభకు ప్రశంసలు దక్కుతుండగా, మరోవైపు వారు తమ క్రీడా పరికరాలను ఓ చిన్న ఈ-రిక్షాలో ఇబ్బంది పడుతూ తీసుకెళుతున్న వీడియో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది.సోమవారం రాంచీలో జరిగిన పురుషుల పోల్ వాల్ట్ ఫైనల్‌లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ ఇద్దరు అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేశారు. తొలుత కుల్దీప్ పేరిట ఉన్న 5.41 మీటర్ల రికార్డును దేవ్ 5.42 మీటర్లతో బద్దలుకొట్టాడు. వెంటనే పుంజుకున్న కుల్దీప్ 5.45 మీటర్లు క్లియర్ చేసి తిరిగి రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే, దేవ్ కూడా అదే 5.45 మీటర్ల మార్కును అందుకోవడంతో




'కౌంట్‌బ్యాక్' పద్ధతిలో అతనికి స్వర్ణం, కుల్దీప్‌కు రజతం లభించాయి. ఈ ప్రదర్శనతో ఇద్దరూ 2026 కామన్వెల్త్ గేమ్స్‌కు (అర్హత మార్కు 5.25 మీటర్లు) సులభంగా అర్హత సాధించారు.ఈ ఘనత సాధించిన కొన్ని గంటలకే, ఈ ఇద్దరు అథ్లెట్లు తమ 5 మీటర్ల పొడవైన, సున్నితమైన ఫైబర్‌గ్లాస్ పోల్స్‌ను ఓ చిన్న ఈ-రిక్షా వెనుక భాగంలో పెట్టుకుని వీధుల్లో ప్రయాణిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. జాతీయ రికార్డు సృష్టించిన క్రీడాకారులకు కనీస రవాణా సౌకర్యం కల్పించకపోవడంపై క్రీడాభిమానులు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ కాకుండా ఇతర క్రీడల్లో అథ్లెట్లకు అందుతున్న మద్దతు ఎంత దయనీయంగా ఉందో ఈ సంఘటన అద్దం పడుతోందని విమర్శలు వెల్లువెత్తాయి.వీరికి ఇలాంటి ఇబ్బందులు ఎదురవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఆరంభంలోనే, తమ పోల్స్ కారణంగా పన్వేల్ స్టేషన్‌లో ఓ టీటీఈ వీరిని రైలు నుంచి దింపేయడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చిందని గతంలో వార్తలు వచ్చాయి. మైదానంలో అద్భుతాలు సృష్టిస్తున్నా, క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలు, సరైన మౌలిక వసతులు లేకపోవడం భారత అథ్లెటిక్స్ దుస్థితికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# లక్కీ ఛార్మ్ త్రిష

## ముగ్గురు హీరోలకు బ్లాక్ బస్టర్లు




సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో 'త్రిష లక్కీ ఛార్మ్' అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. 'వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది' అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో.. అభిమానులు ఆమెను 'లక్కీ ఛార్మ్' అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఆమె అవని పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

------

# కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య

## ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కంగనా



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై యలొలికించారు. అయితే, ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఐశ్వర్య ఫొటోను తన ఇన్‌స్టాలో షేర్ చేసిన కంగన అద్భుతంగా ఉన్నారని ప్రశంసించారు. 'ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. వారి ఇష్టానికి, సౌకర్యానికి తగినట్లు ఉంటాయి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎటువంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. కేన్స్‌లో ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరేదైనా స్టైల్‌లో చూడాలనుకునే వారు మొదట మీ దగ్గర ఏముందో ప్రపంచానికి చూపించవచ్చు కదా?.. అయినా.. రెడ్‌కార్పెట్‌పై ఎప్పుడూ యువ నటీమణులే ఉండరు. ఇలా 50 ఏళ్లలో ఉన్నవారు కూడా మెరుస్తారు. వారిని చూడడం మీకు అలవాటు లేకపోతే ఇకనైనా అలవాటు చేసుకోండని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చారు. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో మే 12 నుంచి 23 వరకూ సందడిగా జరిగింది. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన 'లుమినారా' అనే డీప్ సెర్-బ్లూ గౌన్‌లో ఐశ్వర్య రెడ్ కార్పెట్‌పై నడిచి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. రెండోరోజు వైట్ డ్రెస్‌తో ఫొటోలకు పోజులిచ్చారు.

# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.


# పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళన

## రంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలో పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈసారి ఒకవైపు తన కుమారుడు రామ్ చరణ్ సినిమా విడుదల, మరోవైపు థియేటర్ల యజమానుల సమస్యలు ఉండటంతో ఆయన ఈ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది

# రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం అదనపు ఆకర్షణ


## రామాయణ విదేశీయులను కూడా ఆకర్శించడం ఖాయం




హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం 'రామాయణ్'పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఏఆర్ రెహమాన్ అన్నారు. దాదాపు 4000 కోట్ల బ్జడెట్‌తో నమిత్ మల్హోత్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ గొప్ప ఇతిహాసం గురించి ప్రపంచానికి తెలియాలన్నదే నిర్మాతగా ఆయన ఆకాంక్ష. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్‌తోపాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా పని చేస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడం గురించి తాజా ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడారు. 'సంగీత ప్రపంచంలో ఆయనది విభిన్నమైన శైలి. మాది గొప్ప స్నేహం. మన దేశానికి, సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. జిమ్మర్‌ను ఈ కథలోకి తీసుకురావడం అంటే ఆయన్ను ప్రపంచ వేదికపై ఒక అంబాసిడర్‌లా నిలబెట్టడమే. ఆయన వల్ల విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. ఒక భారతీయ సినిమాకు హన్స్ జిమ్మర్ ఎలాంటి సంగీతాన్ని అందించారో చూడాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఫారినర్స్ సైతం థియేటర్లకు వస్తారు. అలాంటి గొప్ప కళాకారుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. అలాగే నా కెరీర్‌లోనే ఇదిఅతిపెద్ద చిత్రాల్లో ఒకటి. కథ పరంగానే కాదు అన్నివిధాలా ఇది ఆడియన్స్‌ను అలరిస్తుంది. ఈ సినిమా కోసం ఉపయోగిస్తున్న లేటెస్ట్ టెక్నాలజీ సినిమాను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తుంది. దీని ట్రైలర్ త్రీడీలో చూశాను. అద్భుతంగా ఉంది. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ స్థాయిలో ఈ తరహా చిత్రాన్ని చూడలేదు. త్రీడీ విజువల్స్, మ్యూజిక్ ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఇది భారతదేశంలో రూపొందిన అద్భుతమైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది' అని రెహమాన్ అన్నారు.

రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి పార్టు ఈ ఏడాది దీపవళికి విడుదల కానుంది. ఇందులో యశ్ రావణాసురుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నారు.

# ఫ్లాప్ ఇచ్చిన హీరోపై కూడా 100 కోట్లు పెట్టేస్తున్నారు: తమ్మారెడ్డి భరద్వాజ



టాలీవుడ్ దర్శక నిర్మాతగా తమ్మారెడ్డి భరద్వాజకి మంచి పేరు ఉంది. ఆయన కెరియర్ మొదలై 50 ఏళ్లు అవుతోంది. అయితే 15 ఏళ్లుగా నిర్మాతగా ఆయన నుంచి సినిమా రాలేదు. అలాంటి ఆయన నుంచి 'వదలా' అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. జగపతిబాబు - లయ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, ఆకెళ్ల వి.కృష్ణ దర్శకత్వం వహించాడు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ తో తమ్మారెడ్డి భరద్వాజ బిజీగా ఉన్నారు. "ఒకప్పటికంటే ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. కాకపోతే అప్పటికంటే ఇప్పుడు కాస్త కాంప్లికేట్ అయింది. క్వాలిటీ పరంగా చూసుకున్నప్పటికీ, ఆ రోజులలో వచ్చిన సినిమాలు ఏ మాత్రం తగ్గకపోవడం కనిపిస్తుంది. అప్పటికి ఆ సినిమాలు .. ఇప్పటికి ఈ సినిమాలు అనుకోవాలంతే. ఒకప్పుడు హీరోలు ఎక్కువ సినిమాలు చేసేవారు. ప్రేక్షకులు థియేటర్స్ కి ఎక్కువగా వచ్చేవారు. అయితే ఇప్పుటి హీరోలు సినిమాల సంఖ్య తగ్గించుకోవడానికి, ఆడియన్స్ థియేటర్స్ వరకూ రాలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి" అని అన్నారు. "ఎప్పుడూ కూడా 95 శాతం సినిమాలకి డబ్బులు పోతాయి. 5 శాతం మాత్రమే సినిమాలకు డబ్బులు వస్తాయి. అందువలన నిర్మాతలు భయపడుతూనే సినిమాలు తీస్తూ ఉంటారు. సినిమా ఏదైనా ప్రొడ్యూసర్ .. డిస్ట్రిబ్యూటర్ .. ఎగ్జిబిటర్ అందరూ ఫేస్ చేయవలసిందే. పారితోషికం విషయానికి వస్తే, నిర్మాతలు ఇస్తున్నప్పుడు హీరోలు తీసుకుంటారు. ఫ్లాప్ ఇచ్చిన హీరోకి పారితోషికం పెంచి తీసుకునే నిర్మాతలు ఉన్నారు ఇప్పుడు. తీసుకోవడాన్ని హీరోలు తగ్గించాలని అనడం కంటే, ఇవ్వడాన్ని నిర్మాతలు తగ్గిస్తే సరిపోతుంది" అని చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id :